# Official Spokesperson's response to a media query about the proceedings against Aung Sang Suu Kyi and others in Myanmar

December 07, 2021

# మయన్మార్‌లో ఆంగ్ సాన్ సూకీ మరియు ఇతరులపై చేపడుతున్న చర్యల గురించి మీడియా ప్రశ్నకు అధికార ప్రతినిధి స్పందన

డిసెంబర్ 07, 2021

**మయన్మార్‌లో ఆంగ్ సాన్ సూకీ మరియు ఇతరులపై చేపడుతున్న చర్యల గురించి మీడియా ప్రశ్నకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అరిందమ్ బాగ్చి ఈ విధంగా పేర్కొన్నారు:**

“ఇటీవలి తీర్పుల పట్ల మేము కలత చెందాము. పొరుగున ఉన్న ప్రజాస్వామ్య దేశంగా, మయన్మార్‌లో ప్రజాస్వామ్య పరివర్తనకు భారత్ నిరంతరం మద్దతిస్తోంది. న్యాయ పాలన మరియు ప్రజాస్వామ్య ప్రక్రియను తప్పకుండా నిలబెట్టాలని మేము విశ్వసిస్తున్నాము. ఈ ప్రక్రియలను బలహీనపరిచే అలాగే విభేదాలను పెంచే పరిణామాలు ఏవైనా సరే తీవ్రంగా ఆందోళన కలిగించే విషయం. మయన్మార్ తమ దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, చర్చల మార్గాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని పక్షాల ద్వారా ప్రయత్నాలు జరగాలనేది మా హృదయపూర్వక ఆకాంక్ష”.

**న్యూఢిల్లీ**
**డిసెంబర్ 07, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.